**ప్రచురణార్థం** **జూన్ 01, 2015**

తెలంగాణ అమర వీరులకు హైద్రాబాద్ మెట్రో రైల్ నివాళులు.

జూన్ 02న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎం.డి. హెచ్.ఎం.ఆర్ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న తెలంగాణ ఉత్సవాలలో భాగమైన మెట్రో రైలు పనుల పురోభివృద్ధిని ఈ రోజు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు మనందరికి స్ఫూర్తి కావాలి అని అన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం మరియు హైదరాబాద్ ని విశ్వనగరంగా తీర్చిదిద్దే ముఖ్య మంత్రి శ్రీ చంద్రశేఖర రావు గారి కలని నిజం చేసే కార్యక్రమంలో మనందరి బాధ్యత గుర్తు చేసారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా HMR సంస్థ "తెలంగాణ అమరవీరుల నివాళి"ని సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ దగ్గర ప్రతిష్ఠించింది. ఈ 80'x 8' అడుగుల ఫ్లెక్సీ బోర్డ్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలని త్యాగం చేసి అమరవీరులైన “ధృవతారలు” గా వర్ణిస్తుంది. ప్రజలు అమరవీరులకు తమ నివాళులను ఇక్కడ జూన్ 02, 2015 మధ్యాహ్నం 12 గం నుండి అర్పించే వీలు కల్పించామని మెట్రో రైల్ ఎం.డి. శ్రీ ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు.

తెలంగాణ అవతరణోత్సవాలలో భాగంగా మెట్రో రైల్ ప్రాజెక్టు అలంకృత శకటాన్ని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ప్రదర్శిస్తోంది అని ఆయన చెప్పారు. ప్రపంచంలోనే తొలిసారిగా ఒంటి స్థంభాల పైన స్టేషన్ల నిర్మాణం, మెట్రో స్టేషన్ల దగ్గర రహదారి నుండి వేరుగా నిర్మిస్తోన్న సర్వీస్ రోడ్లు, సుందరమైన ఫుట్ పాత్ లు, స్ట్రీట్ ఫర్నీచర్, పచ్చదనం వంటివి అలంకృత శకటంలో చేర్చడమైనది అని, ఆకాశహర్మ్యాలూ వాటి చుట్టుపక్కల పచ్చదనంతో ప్రజా రవాణా మరియు సైకిలింగ్ యొక్క ప్రాధాన్యాలతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ యే విధంగా విశ్వనగరంగా రూపు దిద్దుకుంటుందో కూడా ఈ శకటం తెలియచేస్తుంది అని ఆయన చెప్పారు.

ఇంతే కాకుండా తెలంగాణ సాంప్రదాయాన్ని చాటిచెప్పే సుప్రసిద్ధ స్మారకాలు, వ్యక్తులు, సంస్కృతి, వంటకాలు, మొదలైన వాటిని ముద్రించిన 1000 ఫ్లెక్సి కటౌట్ లను నగరంలోని వేర్వేరు ప్రాంతాలలో మెట్రో స్తంభాలపైన హెచ్.ఎం.ఆర్ సంస్థ ప్రదర్శించింది అని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

**పౌర సంబంధాల అధికారి**

**హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్**




***"Telangana Amaraveerula Nivaali"*** (Tribute to Telangana Martyrs), 80' x 8' backlit board set up by HMR at Parade grounds




Flexi cut-outs put up by HMR on Metro pillars depicting some of the Telangana monuments, culture, personalities, etc.